వైద్య విద్యార్థికి బీఎల్ ఆర్ ట్రస్టు ఆర్థిక సాయం



మాజీ మంత్రి హరీశ్‌రావుతో కలిసి ఆర్థిక సాయం అందజేస్తున్న ఎమ్మెల్యే

మల్లాపూర్, జూన్ 3: ఉన్నత చదువులు చదివే పేద విద్యార్థులకు చేయూతనిస్తూ ఆర్థికంగా తనవంతు కృషి చేస్తున్న బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకుడు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు అభినందించారు. నల్గొండలోని మెడికల్ కాలేజీలో 3వ సంవత్సరం చదువుతున్న మల్లాపూర్‌కు చెందిన పి. శ్రావణి కాలేజీ ఫీజును బీఎల్ఆర్ ట్రస్టు ద్వారా సోమవారం మాజీ మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అందజేశారు.

వ్యాయామశాలలో సౌకర్యాలు కల్పిస్తాం:ఎమ్మెల్యే

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

మల్కాజిగిరి, జూన్ 3: యువత ఆరోగ్యం కోసం వ్యాయామశాలలో సౌకర్యాలు కల్పిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాయంలో వెంకటాపురం డివిజన్ ఇందిరానగర్ వీకర్స్ సెక్షన్‌లోని వ్యాయామశాలలో సౌకర్యాలు కల్పించాలని కోరుతూ ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి డివిజన్‌కు ఒక ఆధునిక జిమ్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఇందిరానగర్ వీకర్స్ సెక్షన్‌లోని వ్యాయామశాలకు పరికరాలను అందజేస్తామని, ఇప్పటికే ఉన్న జిమ్‌లను స్వయంగా పరిశీలించి సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సబితాకిశోర్, అనిల్‌కిశోర్, సంపత్, రమేష్, సయ్యద్ మోసిన్, అనంత్, రాజేష్, సురేష్, శ్రీనివాస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న పూర్వవిద్యార్థులు

మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 3:అనారోగ్యంతో మృతి చెందిన స్నేహితుని కుటుంబానికి తోటి స్నేహితులు లక్షరూపాయల ఆర్థిక సహాయం అందించారు. నాగారం మున్సిపాలిటీ రాంపల్లి గ్రామానికి చెందిన చీర ఆంజనేయులు ఇటీవల మృతి చెందారు. రాంపల్లి జడ్పీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1998-1999 బ్యాచ్ పూర్వ విద్యార్థి ఆంజనేయులు మృతి చెందడంతో పిల్లల చదువుల కోసం రూ.లక్ష అందజేసి అండగా నిలిచారు. అంతకు ముందు పూర్వవిద్యార్థులు మృతి చెందిన మిత్రుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

డ్రైనేజీ సమస్య పరిష్కరించేందుకు కృషి

చర్లపల్లి డివిజన్ డీసీ కాలనీలో అధికారులతో కలిసి పర్యటిస్తున్న కార్పొరేటర్ శ్రీదేవి

చర్లపల్లి, జూన్ 3: చర్లపల్లి డివిజన్ పరిధిలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేయనున్నట్లు డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని డీసీ కాలనీలో సోమవారం వాటర్ వర్క్స్ ఏఈ సందీప్, ఇంజినీర్ ప్రశాంత్, యూజీడీ అధికారి భరత్, కాలనీవాసులతో కలిసి కాలనీలో పర్యటించి స్థానికులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లడుతూ డివిజన్‌లో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు నిధులు కేటాయించనున్నామని, త్వరలో డీసీ కాలనీలో పనులు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. కాలనీలో పూర్తి స్థాయిలో డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు నూతన పైప్‌లైన్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. డివిజన్‌లో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఉమామహేశ్వర్‌రావు, వెంకట్‌రెడ్డి, అంబదాస్, కుమార్, అలివేలు, సరస్వతి, రత్నమ్మ, శ్రీలత, రాములు, నర్సింహ్మారెడ్డి, అబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి హుండీ లెక్కింపు

నేరేడ్‌మెట్, జూన్ 3: ఆనంద్‌బాగ్ చౌరస్తాలో శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయం హుండీ లెక్కింపు సోమవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి రవికుమార్ పర్యవేక్షణలో జరిగింది.మొత్తం 80రోజుల హుండీ లెక్కింపు ద్వారా రూ. 4,35,885 ఆదాయం వచ్చిందని ఆలయ కార్యనిర్వాహణ అధికారి ఏ.బి. రవీంద్ర రెడ్డి తెలిపారు.

హుండీ లెక్కిస్తున్న దృశ్యం



బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాయంలో తెలంగాణ దశాబ్ది వేడుకల ముగింపులో భాగంగా పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి



రామంతాపూర్‌లో జరిగిన తెలంగాణ దశాబ్ది ముగింపు ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

రాష్ట్రాభివృద్ధికి కేసీఆర్ కృషి

- గత పందేండ్లలో దేశంలోనే నంబర్‌వన్
- ఉద్యకారులకు బీఆర్ఎస్‌లో సముచిత స్థానం
- హామీల అమలులో కాంగ్రెస్ విఫలం
- ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్ కృషి
- దశాబ్ది వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి

ఘట్‌కేసర్‌లో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్

కాప్రా చౌరస్తా వద్ద బీఆర్ఎస్ జెండా ఎగురవేసిన బీఆర్ఎస్ శ్రేణులు

పీర్జాదిగూడలోని బీఆర్ఎస్ కార్యాలయ ఆవరణలో పార్టీ జెండా ఆవిష్కరించిన కార్పొరేటర్ మధుసూదన్‌రెడ్డి, నాయకులు

మల్కాజిగిరి, జూన్ 3: ప్రజా సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ కృషి చేస్తుందని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఉద్యమకారులు రావుల అంజయ్య, బద్దం పరుశురారెడ్డి, జేఏసీ వెంకన్నలతో కలిసి ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పోరాటంతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. ఉద్యమకారులకు పార్టీలో సముచిన స్థానం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సబితాకిశోర్, మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, ఉపేందర్ రెడ్డి, అనిల్‌కిశోర్, రాము యాదవ్, జీకే హన్మంతరావు, పరమేష్, మధుసూదన్‌రెడ్డి, సయ్యద్ మోసిన్, రమేష్, అనంత్, రాజేష్, సురేష్, వెంకటేష్, సంపత్, గణేష్, జనార్దన్, చంద్రశేఖర్, సతీష్, శైలేందర్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

- **చర్లపల్లి:** తెలంగాణ సమాజం, రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా మాజీ సీఎం కేసీఆర్ కృషి చేశారని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు ఏఎస్‌రావునగర్ డివిజన్ టీఎస్ఐఐసీ కాలనీలో పార్టీ జెండాను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన పది సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్ స్థానంలో మాజీ సీఎం కేసీఆర్ నిలబెట్టారని ఆయన గుర్తు చేశారు. ఎన్నికల్లో అమలు కానీ హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఉప్పల్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించామన్నారు. అనంతరం మాజీ మంత్రి హరీశ్‌రావు జన్మదిన వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌బీకాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్లు రామారావు, శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు మహిపాల్‌రెడ్డి, కుమార్‌స్వామి, బాల్‌రాజు, మణెమ్మ, శిరీషారెడ్డి, లక్ష్మి నారాయణ, మణెమ్మ, మురళిపంతులు, రహీం, రాజయ్య, రాజు, గిరి, రాజిరెడ్డి, రాజు, శివదేవచారి, దేవిరాజు, సత్యనారాయణ, రామ్ భద్రయ్య, భాస్కర్, సత్యనారాయణగౌడ్, గడ్డం శ్రీను, మొగులయ్య, నర్సింహా, రవి, కుమార్, గోవర్ధన్ చారి, దాసు, హరినాథ్‌రెడ్డి, సాంబశివారెడ్డి, సరిత, కవిత, మౌనిక, ప్రమోద్, రేణుక, గణపతిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- **రామంతాపూర్:** రామంతాపూర్ ప్రధాన రహదారిలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ముగింపు ఉత్సవాల్లో పార్టీ జెండాను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎగురవేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర చిహ్నం, కాకతీయ తోరణాన్ని చెరిపివేయాలన్న కాంగ్రెస్ ప్రభుత్వ ఆలోచన మానుకోవాలన్నారు.అనంతరం హోమియోపతి వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ జ్యోత్స్న నాగేశ్వర్ రావు,సంపత్‌రావు,శ్రీకాంత్‌గౌడ్,డాక్టర్ బీవీచారి, శ్రీనివాస్ రెడ్డి,నర్సింగ్‌రావు,సంపత్‌కుమార్,శంకర్, జహీంగీర్,శంకర్, పవన్,సోమిరెడ్డి, నర్సింహా, ఫయాజ్,రామచంద్రాచారి,రాజు తదితరులు పాల్గొన్నారు.
- **ఘట్‌కేసర్:** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలోఘట్‌కేసర్‌లో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండు పంపిణీ చేశారు. కార్యక్రమాలలో వైస్ చైర్మన్ మాధవ రెడ్డి,కౌన్సిలర్లు, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి హరిశంకర్ ముదిరాజ్,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.
- **కాప్రా:** కాప్రాడివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఓల్డ్ కాప్రాలోని తహసీల్ కార్యాలయం చౌరస్తాలో సీనియర్ నాయకుడు నవీన్‌గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ నాయకులు ఎన్.మహే ష్, వెంకటేష్, దామోదర్‌గౌడ్, భాస్కర్‌గౌడ్, కుమార్, గిల్బర్ట్, భిక్షపతి, సాయికుమార్, సరోజ, ఇందిర, సుజాత, మాధురి, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాలాల్లో పూడికతీత పనులు చేపట్టాలి

ఉప్పల్, జూన్ 3: నాచారం పెద్దనాలలోని పూడికతీత పనులు వెంటనే చేపట్టాలని నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ సూచించారు. ఈమేరకు ఆమె మాట్లాడుతూ వర్షాలు ప్రారంభమవుతున్న ఇప్పటికి పనులు పూర్తిచేయలేదన్నారు. ప్రతి ఏడాది పనులు సరిగా చేయకపోవడంతో సమస్యలు వస్తున్నాయని, అధికారుల నిర్లక్ష్యంతోనే పూడికతీత పనులు సరిగా జరుగడంలేదన్నారు. పనులపై కార్పొరేటర్ లెటర్‌ను తీసుకోవాల్సిన అధికారులు లెటర్ ఇవ్వకుండానే బిల్లులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. పనులు సరిగా చేయకపోవడం, కాంట్రాక్టర్లు, అధికారుల నిర్లక్ష్యంపై జీహెచ్ఎంసీ కమిషనర్, జోనల్ కమిషనర్‌లకు ఫిర్యాదు చేశామన్నారు. నాలా పూడికతీత పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టి, ముంపు సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

టూరిజం ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

సుద్దాల అశోక్‌తేజను సన్మానిస్తున్న టూరిజం ఉద్యోగులు

ఉప్పల్, జూన్ 3: తెలంగాణ టూరిజం కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజమౌళి ఆధ్వర్యంలో సోమవరం ఉప్పల్ శిల్పారామంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సుద్దాల అశోక్‌తేజ హాజరైనారు. తెలంగాణ సాహిత్యం, కళలు, యాస, భాషకు తగిన గుర్తింపును తీసుకురావడం హర్షణీయమన్నారు. టూరిజం కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా తీసుకోవాలని కోరారు. అనంతరం అశోక్‌తేజను ఘనంగా సత్కరించారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన కళా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పలువురు సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

దుండిగల్, జూన్3 : నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కొలన్‌శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్‌లకు చెందిన ప్రజలు సోమవారం కేఎస్ఆర్‌ను ఆయన కార్యాలయంలో కలిసి తమ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు.

సర్కారు బడులను పరిశుభ్రం చేయాలి

మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 3: పాఠశాలలు ప్రారంభమయ్యే రోజుకు ముందే మున్సిపల్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు పరిశుభ్రంగా చేయించాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం మున్సిపాలిటీలోని ప్రభుత్వ పాఠశాలలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో పరిసరాలు,టాయిలెట్స్, తరగతి గదులను శుభ్రం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రాజేందర్ కుమార్, మేనేజర్ చంద్రశేఖర్, అధికారులు రాంరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాగారం ప్రభుత్వ పాఠశాలలో పరిసరాలను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి

మహాలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు

మల్కాజిగిరి, జూన్ 3: మౌలాలి డివిజన్ హెచ్‌బీ కాలనీ ఫేజ్-2లోని మహాలక్ష్మి ఆలయ వార్షికోత్సవాల్లో భాగంగా సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, ఉపాధ్యక్షులు ఎస్‌వీ రమణరావు, వీ లక్ష్మిరెడ్డి, ఎ లక్ష్మీప్రభావతి, కార్యదర్శి కేబీ ప్రసాద్, వీ.జితేందర్‌రావు, ఎ.సంజీవరాణి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి పూజలు చేస్తున్న మహిళలు

ప్రమాదానికి గురైన విద్యార్థికి అండగా..

కావేరికి ఉచిత విద్యను అందించేందుకు హామీనిస్తున్న విద్యావేత్త సతీష్

మల్లాపూర్, జూన్ 3: ప్రమాదంలో గాయపడిన విద్యార్థికి అండగా ఉంటానని మేడ్చల్ జిల్లా బీజేపీఅధికార ప్రతినిధి మునిగంటి రాంప్రదీప్ అన్నారు. మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ చైతన్యనగర్‌లో నివసిస్తున్న నాగరాజు కుమార్తె కావేరి వారం రోజుల క్రితం చెట్టుపై నుంచి ప్రమాదవశాత్తు కిందపడగా గాయాలయ్యాయి. ఆమె వివరాలు తెలుసుకున్న రాంప్రదీప్ చికిత్స నిమిత్తం మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ సహకారంతో గాంధీ వైద్యశాలలో చేర్పించి మెరుగైన వైద్యాన్ని అందించారు. ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న కావేరికి ఉచిత విద్యను అందించేందుకు రాంప్రదీప్ ప్రముఖ విద్యావేత్త బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సతీష్‌ను కలిశారు. వెంటనే స్పందించిన సతీష్ కావేరికి ఉచిత విద్యను అందిస్తామని హామీ ఇచ్చారు. దీంతో కావేరి తల్లి దండ్రులు హర్షం వ్యక్త చేశారు. ఈ కార్యక్రమంలో అనూష రాంప్రదీప్, లింగం పాల్గొన్నారు.

డ్రగ్స్ విక్రయం..యువకుడు అరెస్టు

బాలానగర్ , జూన్ 3 : డ్రగ్స్ విక్రయాలకు పాల్పడుతున్న ఓ యువకుడిని ఎస్‌టీఎఫ్ పోలీసులు, బాలానగర్ ఎక్సైజ్ పోలీసులు సంయుక్తంగా పట్టుకుని.. 4.1కిలోల ఏడీఎఫ్ డ్రగ్స్, 1 ఐఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఎస్‌టీఎఫ్ పోలీసులు, బాలానగర్ ఎక్సైజ్ సీఐ వేణు కథనం ప్రకారం.... షేక్ ఫారుఖ్ చెన్నైలో బీటెక్ చదువుతున్న సమయంలో ఏర్పడిన ఆర్థిక ఇబ్బందులను అదిగమించడానికి బెంగుళూరు నుంచి డ్రగ్స్ తీసుకువచ్చి హైదరాబాద్‌లో విక్రయిస్తున్నాడు. ఇందులో భాగంగా సోమవారం కూకట్‌పల్లి వడ్డేపల్లి ఎన్‌క్లేవ్‌లో విక్రయాలకు పాల్పడుతుండగా .. సమాచారం అందుకున్న ఎస్‌టీఎఫ్ సీఐ శ్రీధర్, ఎస్సై రఘు, సిబ్బందితో కలిసి అతడిని పట్టుకుని.. 4.1 కిలోల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం బాలానగర్ ఎక్సైజ్ పోలీసులకు ఫారుఖ్‌ను, స్వాధీనం చేసుకున్న డ్రగ్స్‌ను అప్పగించారు. ఈమేరకు బాలానగర్ ఎక్సైజ్ పోలీసులు కేసు నమోదు చేసి అతడిని రిమాండ్‌కు తరలించారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

నేరేడ్‌మెట్, జూన్ 3: మహిళ అనుమానాస్పదంగా మృతి చెందింది. నేరేడ్‌మెట్ ఇన్‌స్పెక్టర్ సందీప్‌కుమార్ స్థానికులు కథనం ప్రకారం...గుండ్రోలు మాధవి (34)తో భర్త రాజు మృతి చెందడంతో ముగ్గురు పిల్లలను తన తల్లి వద్ద వదిలి పెట్టి ఒంటరిగా మల్కాజిగిరి డివిజన్ బలరాంనగర్‌లో ఓ ఇల్లు అద్దెకు తీసుకుని శ్రీజ పెసిలిటీస్ కార్యాయాన్ని ఏర్పాటు చేసుకుంది. ఈ క్రమంలో అడ్డగుట్టకు చెందిన సాయి (24) అనే వ్యక్తి పరిచయం అయ్యాడు. వారిద్దరు కలిసి సహజీవనం చేస్తున్నట్లు మాధవి కుటుంబ సభ్యులు తెలిసింది. ఈనెల 2న మాధవి తన పెద్ద కుమారుడు పవన్‌కు ఫోన్ చేసి బీరువాలో రూ.20వేలు నగదు ఉన్నాయి తీసుకోవాలని, నా ఫోన్‌లోని గూగుల్‌పేలో రూ.8వేలు ట్రాన్స్‌ఫర్ చేసుకోవాలని మెసేజ్ పెట్టింది. ఈ క్రమంలో సోమవారం ఉదయం సాయి అనే వ్యక్తి మాధవి పెద్దకుమారుడు పవన్‌కు ఫోన్ చేశాడు. మీ అమ్మ నా ఫోన్ లిఫ్ట్ చేయడంలేదు. ఒకసారి ఇంటికి వెళ్లి చూడాలని తెలిపాడు. వెంటనే కుటుంబ సభ్యులతో వచ్చి ఇంట్లో చూడగా తల్లి మెడకు చున్నీతో కట్టినట్లు తలకు తీవ్ర గాయంతో రక్తం మడుగులో ఉంది. వెంటనే వారు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించిన మాధవి అప్పటికే మృతి చెంది ఉంది. పోలీసులు కేసు నమోదు చేశారు. మా తల్లి మృతికి సాయి అనే వ్యక్తిపై అనుమానం వ్యక్తం చేస్తూ నేరేడ్‌మెట్ పోలీసులకు వారు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకుని విచారిస్తామని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించినట్లు సీఐ సందీప్‌కుమార్ తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

ఉప్పల్, జూన్ 3: పేకాట కేసులో పలువురిని ఉప్పల్ పోలీసులు అరెస్టు చేశారు. ఈమేరకు 7 మందిని అదుపులోకి తీసుకొని, రూ.30,770 నగదును, 6 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఉప్పల్ ఎస్సై రమేష్ కథనం ప్రకారం.. ఉప్పల్ న్యూభరత్‌నగర్‌లో పేకాట ఆడుతున్నట్లు సమాచారం మేరకు సిగ్మా హోటల్‌లో తనిఖీలు చేపట్టారు. ఈ మేరకు బెట్టింగ్ పెట్టి, పేకాట ఆడుతున్న వారిని గుర్తించారు. ఈ మేరకు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. స్వరూప్‌నగర్‌కు చెందిన తీరిపెల్లి సమ్మయ్య, గాంధీనగర్‌కు చెందిన గడ్డం ప్రభాకర్‌రెడ్డి, భరత్‌నగర్‌కు చెందిన గొరిగె మహేష్, సిక మహేష్, పి.ఆంజనేయులు, బీరప్పగడ్డకు చెందిన ఐలయ్య, భరత్‌నగర్‌కు చెందిన క్రిష్ణలుగా గుర్తించారు.

వ్యక్తి అదృశ్యం

రామలింగయ్య(ఫైల్)

జవహర్‌నగర్, జూన్ 3: వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి చోటుచేసుకుంది. కౌకూర్ ప్రాంతంలోని సుజిత్ గ్రీన్ గోల్ప్ ఎన్‌క్లేవ్ బి బ్లాక్‌లో నూతలపాటి రామలింగయ్య, భార్య లక్ష్మి, కుమార్తెతో కలిసి నివాసముంటున్నారు. రామలింగయ్య ఆర్మీలో పనిచేసి ఉద్యోగ విరమణ పొందాడు. కుమార్తె ఉద్యోగరీత్యా చెన్నైలో ఉంటుంది. పెళ్ళయినప్పటి నుంచి భార్య లక్ష్మిని మద్యం తాగి వేధింపులకు గురి చేసేవాడు. ఇటీవల మద్యం విపరీతంగా తాగుతూ... నిత్యం లక్ష్మిని శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నాడు. ఈ క్రమంలో భార్య లక్ష్మి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు చేసిన సమాచారం తెలిసి మే 31న ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్ళి ఇంత వరకు తిరిగిరాలేదు. దీంతో రామలింగయ్య (55) ఆచూకీ కోసం వెతికిన ఫలితం లభించలేదు. ఈమేరకు కుటుంబసభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

కీసర, జూన్ 3: కీసరలోని స్నేహకాలనీలో సరోజమ్మ అనారోగ్యంతో మృతిచెందింది. సోమవారం వారి కుటుంబాన్ని కీసర నేతలు నాయకపు వెంకటేశ్ ముదిరాజ్, బెలిదే రమేశ్‌గుప్త పరామర్శించారు. బాధిత కుటుంబాలకు నాయకపు వెంకటేశ్ రూ.10వేలు,బెలిదే రమేశ్‌గుప్త రూ.5వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు.

బీఆర్ఎస్ నాయకులు తిప్పని సంపత్‌కుమార్ పుట్టిన రోజు పురస్కరించుకొని రామంతాపూర్ ప్రధాన రహదారిలో భారీ కేక్‌ను కట్ చేశారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పాల్గొని ఆయనను ఘనంగా సన్మానించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. -రామంతాపూర్

మాజీ మంత్రి హరీశ్‌రావుకు జన్మదిన శుభాకాంక్షలు

చర్లపల్లి/మేడ్చల్/మల్లాపూర్, జూన్ 3: మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు జన్మదినాన్ని పురస్కరించుకొని చర్లపల్లిలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కేక్‌కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మల్లాపూర్, మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ల కార్పొరేటర్లు దేవేందర్‌రెడ్డి, ప్రభుదాస్, హరీశ్‌రావుకు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జి. శ్రీనివాస్‌రెడ్డి, రామారావు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. అలాగే గౌడవెల్లి గ్రామ మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నేత జగన్ రెడ్డితో కలిసి హరీశ్‌రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.